

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఆదివారం,2 నవంబర్ 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు


### త్వరలోనే నిడదవోలులో

# మార్కెట్ యార్డు, రైతు బజార్ ఏర్పాటు

**-రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** నిడదవోలు పట్టణంలో మార్కెట్ యార్డు,రైతు బజార్ ఏర్పాటు కోసం చర్యలు ప్రారంభించామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఇప్పటికే అవసరమైన స్థలాన్ని నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ కేటాయించారని వెల్లడించారు. శనివారం నిడదవోలు పట్టణంలోని రంగా సుబ్బారావు- శ్రీమతి సత్యవతి కాపు కళ్యాణ మండపం వద్ద జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్,డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రిదుర్గేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలో గాలింకి జిన్నాబాబు (ఛైర్మన్), పువ్వల రతీదేవి (వైస్‌ఛైర్మన్),డైరెక్టర్లుగాకోరశిక వెంకటేశ్వర రావు, మారిశెట్టి మీనాక్షి, నల్లూరి అరుణ, పోతబత్తుల శ్రీనివాసరావు,వాకాసత్యనారాయణ,కడలి హేమలత, దిద్దే అరుణకుమారి, దాసం సూర్య సుబ్రహ్మణ్యం, సంగీత పార్వతీదేవి,కాసాకానిసతీష్,దేవళ్ల సత్యశైలజ, కారుమూరి శేషబాబు, హనుమంతు వెంకన్న, అలాగే ఎక్స్ అఫీషియో సభ్యులుగా భూపతి ఆదినారాయణ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి, ధాన్యం కొనుగోలు, ధరల స్థిరీకరణకు,

- తరువాయి 2లో..

### మంత్రి సుభాష్‌కు

# సీఎం చంద్రబాబు ప్రశంసలు

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** ఉండవిల్లిలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగృహంలో మొంథా తుఫాన్‌లో మెరుగైన సేవలు అందించిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను సీఎం చంద్రబాబు ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించారు. అటు కోనసీమ జిల్లాలోనూ, ఇన్చార్జి మంత్రిగా ఉన్న కృష్ణా జిల్లాలోనూ తీసుకున్న మెరుగైన తుఫాను సహాయక చర్యలు పట్ల సీఎం ప్రత్యేకంగా అభినందించారు.



# ఎమ్మెల్యే 'పంతం'కి సీఎం చంద్రబాబు ప్రశంస

**– 'మొంథా' తుఫాన్ ఫైటర్ అవార్డును అందుకున్న ఎమ్మెల్యే నానాజీ**

**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** ఇటీవల వచ్చిన 'మొంథా' పెను తుఫాన్‌ను అధికారుల సమన్వయంతో సమర్థ వంతంగా ఎదుర్కొని బాధితులను పునరావాస శిభిరాలకు ముందస్తుగా పంపించి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి, ఎప్పటికప్పుడు పూర్తి పర్యవేక్షణలో రాత్రనకా పగలనకా ఒక సైనికుడులా పని చేసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 'మొంథా' తుఫాన్ ఫైటర్ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీని సీఎం అభినందించారు.



### పెద్ద ఎత్తున సంక్షేమ ఫలాలు

## అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

**-ఎమ్మెల్యే జ్యోతుల**



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీకార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి-సంక్షేమంతోకూడిన సుపరిపాలన అందిస్తున్నాం అనిఅర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ రూ. 3 వేల నుంచి 4వేలకు పెంచాం అన్నారు.అర్హత లేని వైసిపి నేతలు నేడు విమర్శలు చేస్తున్నారు.దేశంలో సంక్షేమ పథకాలు బాగా అమలు చేస్తున్న రాష్ట్రం ఏపీ ,గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనతో అభివృద్ధిమయం చేస్తున్నాం

- తరువాయి 2లో..

### మొంథా తుఫాను ప్రభావిత కుటుంబాలకు

# నిత్యావసర సరుకుల పంపిణీ

-ప్రతి మత్స్యకారుడు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలి
-ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాను ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున సహాయంగా నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విపత్తు సమయంలో ప్రజల పట్ల కుటుంబ సభ్యుల్లా వ్యవహరిస్తుందని, ప్రతి ఒక్కరికీ తగిన సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు.

శనివారం సాయంత్రం స్థానికఆల్కాట్ గార్డెన్స్ ప్రాంతంలోని 83వ చౌక ధరల దుకాణం వద్ద, తుఫాను కారణంగా పునరావాస కేంద్రాల్లో ఉన్న 28 కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ "గతంలో కూడా విపత్తు సమయంలో ప్రభుత్వం ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించింది. ఇప్పుడు కూడా అదే విధంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ప్రజల కోసం నిబద్ధతతో కృషి చేస్తున్నారు" అని పేర్కొన్నారు.కాతేరు, ధవళేశ్వరం, హుకుంపేట, వేమగిరి ప్రాంతాల్లోని ముంపు బాధిత కుటుంబాలందరికీ నిత్యావసర సరుకులు పంపిణీ చేయబడినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న 28 కుటుంబాల్లో 16 మంది మాత్రమే మత్స్యకారులుగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, మిగిలిన వారు కూడా వెంటనే మత్స్యశాఖ వద్ద నమోదు చేసుకోవాలని, తద్వారా విపత్తుల సమయంలో ప్రభుత్వ పరిహార పథకాలకు అర్హులు అవుతారని సూచించారు. మత్స్యకారులకు

- తరువాయి 2లో..

### నవంబర్ 3వ తేదీ

## సోమవారం యథాతథంగా

## పీజీఆర్ఎస్ కార్యక్రమం




-1100 కాల్‌సెంటర్ ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కార సమాచారం"
-"9552300009 వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రభుత్వ పౌర సేవలు"
-జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) నవంబర్ 3 వ తేదీ సోమవారం యథాతథంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ప్రజలు వ్యయ

- తరువాయి 2లో..

# చెరువు కాలుష్యం నుండి విముక్తి కల్పించండి.. మహాప్రభో..!

**– కోదండరామపురం వాసుల వినతి**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మున్సిపాలిటీ శివారు కోదండరామపురం వాసులకు కక్కిరి దొడ్డి చెరువు కాలుష్యం నుండి ముక్తి కల్పించాలని సామర్లకోట మండల తహసిల్దార్ కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్యలకు ఆ ప్రాంత వాసులు శనివారం ఫిర్యాదులు చేశారు. కోదండరామపురం జై భీమ్ యంగ్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో తహసిల్దార్ కమిషనర్లను కలిసి చెరువు సమస్యను వివరించారు. చేపల చెరువుగా మున్సిపాలిటీ ఫిషర్మెన్ సొసైటీకి లీజుకి ఇవ్వడంతో పెంపకం దారులు రెండు రోజులకు ఒకసారి చనిపోయిన కోళ్లను చేపలకు మేతగా వేస్తున్నారని దాంతో చెరువు నీటి నుండి తీవ్ర దుర్వాసన వచ్చి కోదండరాంపురం ప్రజలు అంటు రోగాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ చెరువులో నీటిని పశువులకు త్రాగునీరుగాను, సమీప స్మశానంలో అంత్యక్రియలు చేసిన వారు స్నానాలకు ఉపయోగిస్తారని, రెండు రోజులకు ఒకసారి చనిపోయిన కోళ్లను ను చెరువులో మేతగా ఫిషర్ మాన్ కోఆపరేషన్ సొసైటీ వాళ్ళు వేయడంతో తీవ్ర అనారోగ్యాలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన కోళ్ళ పరంగా తీసుకువచ్చి చెరువులో మేతగా వేయడం వల్ల కోళ్లు బాగా కుళ్ళిపోయి తీవ్ర దుర్వాసన వస్తూ పశువులకు సైతం నీరు త్రాగడానికి వీలు లేకుండా తయారైంది అన్నారు.రోగాలు ప్రజలే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే పరిశీలించి కోదండరాంపురం వాసులకు అనారోగ్య సమస్యల నుండి విముక్తి కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. తొలుత తహసిల్దార్ అనంతరం కమిషనర్లను కలిసి వారు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మున్మిడి రమణ, కార్యదర్శి సత్తిబాబు, శ్రీను, వినోద్, కన్నా బత్తుల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.మండల తాసిల్దార్ కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి స్పందిస్తూ తక్షణమే ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ వారికి నోటీసులు ఇచ్చిసమావేశం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**– పిఠాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ వంగా గీత విశ్వనాథ్**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను మరియు ఏలేరు వరద ఉధృతి కారణంగా పిఠాపురం నియోజకవర్గ పరిధిలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగ గీతా విశ్వనాథ్ డిమాండ్ చేశారు. పిఠాపురం మండలం మాధవపురం, ఇల్లింద్రాడ గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను శనివారం పరిశీలించారు. మాధవపురం గ్రామం నందు గత కొంతకాలంగా కురిసిన భారీ వర్షాల వల్ల ఏలేరు రిజర్వాయర్ నుండి నీరు విడుదలై దిగువ ప్రాంతమైన పిఠాపురం ప్రాంతం తీవ్ర పంట నష్టం జరిగి అనేకచోట్ల గండ్లు పడటం జరిగిందన్నారు. ఆ గండ్లు పూడ్చక పోవడం వలన మొంథాతుఫాను తీవ్ర తాకిడికి తీవ్ర పంట నష్టం జరిగిందని, అదే సందర్భంలో ఏలేరు నీరు విడుదల వలన మాధవపురం, ఇల్లింద్రాడ వరి పంట పొలాలు మునిగిపోవడం వల్ల తీవ్ర



పంట నష్టం జరిగి రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి గండ్లను పూడ్చి బాధిత రైతులకు తక్షణ సాయం అందించాలని కోరడమైనదన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వలన ఆర్థిక భరోసా



**– పెద్దాపురం ఎమ్మెల్యే చిన రాజప్ప**

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం వలన వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు ఆర్థిక భరోసా లభిస్తుందని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. శనివారం సామర్లకోటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా రాష్ట్రంలో ఇండస్ట్రీస్, ఐటీ రంగం, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా కార్మికులకు ఇండస్ట్రీస్ తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, బలుసు వాసు, అడబాల కుమారస్వామి, మార్కెటింగ్ చైర్మన్ అందుగుల మణి కుమారి కమిషనర్ శ్రీవిద్య, కూటమీ నాయకులు అందుకు జార్జి చక్రవర్తి గోలీ సత్యనారాయణ పాల్గొన్నారు.

# మధ్వసమాఖ్య ఆధ్వర్యంలో 5న కార్తీక సమారాధన

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : కార్తీక మాస సందర్భంగా ఉత్తరాది మఠ పీఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ అనుగ్రహంతో ఆంధ్ర మధ్వ సమాఖ్య ఆధ్వర్యంలో కార్తీక సమారాధన కార్యక్రమం. నవంబర్ 5 తారీకు( బుధవారం.) పౌర్ణమి రోజున ఉత్తరాది మఠాధికారి సుధా పండితులు విజయ సింహాచారి స్వీయ పర్యవేక్షణలో కార్యక్రమం జరుగుతుందని కార్తీక సమారాధన కమిటీ కన్వీనర్ చిల్లరిగ వెంకట అన్నాజీ రావు తెలిపారు సోమవారం రాత్రి కార్తీక సమారాధన నిర్వహణపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించామని అందులో తీసుకుని నిర్ణయాలను సమాఖ్య కార్యదర్శి కందాలం నరసింహారావు తెలిపారు పవిత్ర గోదావరి తీరంలో ఉత్తరాది మఠ పీఠాధిపతులైన శ్రీ సత్య దిశ శ్రీ సత్య జ్ఞాన మూల బృందావనాల సన్నిధానంలో కార్తీక సమారాధన కార్యక్రమాన్ని విశేషంగా నిర్వహిస్తున్నామని తెలిపారు తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న మధ్వగృహస్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని గురువుల దర్శనం



మరియు పండిత విజయ సింహాచార్ అనుగ్రహపూర్వక ప్రవచన కార్యక్రమాన్ని శ్రవణం చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు ఆరోజు ఉదయం 10:30 గంటల నుండి ధాత్రి హోమాన్ని నిర్వహిస్తున్నామని అనంతరం సమారాధన కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున తామెల్లరు విచ్చేసి.

కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా నరసింహారావు విజ్ఞప్తి చేశారు. ఈ విశేష కార్యక్రమానికి తమ సహాయ సహకారాలను ఫోన్ పే నెంబరు 96181 92810 కు పంపవల సిందిగా నరసింహారావు విజ్ఞప్తి చేశారు. ఎంతో పవిత్రమైన గురువుల సన్నిధానంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొన వలసిందిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న మధ్వ గృహస్తులు అందరిని ఆయన కోరారు. ధాత్రి హోమమునకు 516/–అన్నదానం సేవకు 1116/– సేవా రుసుమును నిర్ణయించడం జరిగిందన్నారు.

# త్వరలోనే నిడదవోలులో మార్కెట్ యార్డు, రైతు బజార్ ఏర్పాటు

మొదటిపేజి తరువాయి

పారదర్శక వ్యవస్థ ఏర్పాటు దిశగా కృషి చేయాలని సూచించారు. తాను ఎక్స్ అఫీషియో చైర్మన్‌గాకమిటీమరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

అలాగే రైతాంగ అభివృద్ధి, పంటలసేకరణ,మౌలిక సదు పాయాల మెరుగుదల, పునరావాసం అవసరమైన ప్రాంతాల అభివృద్ధి, రహదారి మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థ పటిష్టతకోసంచర్యలు చేపడతామని తెలిపారు. మంత్రిదుర్గేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, మౌలిక వసతులఅభివృద్ధి, పర్యాటక ప్రోత్సాహం, మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. ఈ క్రమంలో నిడదవోలు పట్టణాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి రూ.3 కోట్లు, అలాగే ఎర్రకాలువ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.290 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, జిల్లా మార్కెటింగ్ అధికారి సునీల్, వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తున సంక్షేమ ఫలాలు అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

మొదటిపేజి తరువాయి

అని జ్యోతులనెహ్రూఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఎస్ అప్పలరాజు, కుంచేరాజా, కందుల చిట్టిబాబు, కుంచే రామకృష్ణ, సూరంపాలెం బాలు,గండేపల్లి ఎంపిడిఓ హరికృష్ణ సత్య రెడ్డి,కర్రి చందర్రావు, అల్లం గోవిందు అల్లం శ్రీను,నల్లల శివ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను ప్రభావిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

మొదటిపేజి తరువాయి

50 కేజీల బియ్యం, ఇతరులకు 25 కేజీల బియ్యం, అలాగే పామాయిల్, కందిపప్పు, పంచదార, ఉల్లిపాయలు, బంగాళాదుం పలు వంటి ఆరు రకాల నిత్యావసర సరుకులు అందజేశారు. ఉపాధి కోల్పోయిన వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పాపారావు, డీటీ పౌర సరఫరా అధికారి నాగలక్ష్మి, ఇతర అధికారులు, రొంపిచర్ల ఆంటోనీ ,కక్కల రమేష్, చిట్టి మాని శ్రీను ,బొంతు ప్రసాద్, పాలిక రమణ, కేత అప్పారావు, కట్ట చిన్నారావు ,బొంతు కోట పీత వంశీ స్థానిక ప్రజాప్రతినిధులు మత్స్యకార కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 3వ తేదీ సోమవారం యథాతథంగా పీజీఆర్ఎస్ కార్యక్రమం

మొదటిపేజి తరువాయి

ప్రయాసలకు కూడి జిల్లా కలెక్టరేట్‌కు కాకుండా మీడివిజన్ మండల కేంద్రంలో, గ్రామ వార్డు సచివాలయాల్లో అర్జీలుఅందచేసి సమస్య పరిష్కారం పొందాలని తెలియ చేశారు. అదే విధంగా ప్రజలు తమ అర్జీలను 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు లేదా meekosam.ap.gov.in తెలియజేసే అవకాశం ఉందని తెలిపారు. గతంలో అందచేసిన అర్జీల పరిష్కార స్థాయి తెలుసు కునేందుకు 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) నెంబర్‌కు ఫోన్ చేసి పరిష్కార స్థితి తెలుసుకునే అవకాశం ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఆయా జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో ప్రధాన కార్యాలయాల్లో నిర్వహించే పిజిఆర్ఎస్‌లో జిల్లా, రెవెన్యూ, డివిజన్ అధికారులు , ఇతర జిల్లా అధికారులు , క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి కాకుండా డివిజన్, మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ, సచివాలయ కార్యాలయాల్లోనే అర్జీలు అందచేసి తగిన పరిష్కారం పొందాలనీ కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

# సంక్షోభంలోనూ.. సంక్షేమం పైనే కూటమి ప్రభుత్వం దృష్టి!





**– రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శిరీష దేవి**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్** :సంక్షోభంలోనూ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, పోలవరం నిర్వాసితులకు రూ.1000 కోట్లు పంపిణీ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శిరీష దేవి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నిసంక్షోభాలు ఉన్నాసంక్షేమాభివృద్ధిలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే శిరీష దేవి అన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు నగదు పంపిణీ కార్యక్రమం శనివారం వేలేరుపాడులో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు భూసేకరణ, పునరావాసం లబ్ధిదారులకు పూర్తిగా న్యాయం చేసేది కూటమి ప్రభుత్వమే అన్నారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా రంపచోడవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నష్టపోయినట్లు ఆమె తెలిపారు.వారి కోసం మొదటిగా శాసన సభ సమావేశాల్లో మాట్లాడినట్లు తెలిపారు.తద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ద్వారా మొదటి విడతగా నగదు విడుదల చేయించినట్లు పేర్కొన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు వలన అనేక సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే 18 సంవత్సరాలు పూర్తయిన వారికి నష్ట పరిహారం అందేలా వినతులు వస్తున్నాయని, వాటిపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టిలో పెట్టడం జరిగిందన్నారు. ఏది ఏమైనా పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలంటే కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమన్నారు. గత ప్రభుత్వం హయాంలో పోలవరం నిర్వాసితుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉండగా, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దాన్ని వేగవంతంచేసి,నిర్వాసితులకళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు. నష్ట పరిహారం చెల్లింపు,భూసేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తినా కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు అండగా ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే బాలరాజు,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ,కూటమి నాయకులు కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యం

**– పాటి చలపతిరావు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటి చలపతిరావు పాల్గొని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్న కూడా ప్రతి నెల ఒకటో తారీకు ని పెన్షన్ పంపిణీ చేస్తూ వృద్ధులకు, వితంతువులు, వికలాంగులు కలలో ఆనందంగా ఉండటం చూస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్ళా,సంక్షేమంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉండేటట్లు మన నాయకులు మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపినారు. ఇటీవల సంభవించిన మొంత తుఫాన్ సమర్ధవంతంగా ఎదుర్కొని ఎటువంటి ప్రాణ నష్టం కలుగకుండా పునరావాస కేంద్రాలకు లోతు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలు చేర్చి నిత్య అవసర సరుకులు అందించి ప్రతి బాధితుడికి 1000 రూపాయలు అందించి తుఫాన్ తగిన తరువాత కూడా మరల నిత్య అవసర సరుకులు అందించి వారి ప్రాంతాలకు క్షేమంగా పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం మరియు మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ది అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పాటి సంపత్ కుమార్, ఐటిడిపి మండల ఇన్చార్జి బాచినేని శ్రీకాంత్, గ్రామ కమిటీ అధ్యక్షులు సరిహద్దు వెంకన్న ,యూనిట్ ఇన్చార్జి పొలడుగు నవీన్, బూత్ ఇన్చార్జిలు పాటి దామోదర్ రావు, రాసాల నాగేంద్రబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మహర్షి విద్యార్థి కౌశిక్



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అనపర్తిలో జరిగిన అండర్ 19 విభాగం జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో ఆత్రేయపురం మహర్షి విద్యానికేతనకు చెందిన మిరియాల కౌశిక్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మహర్షి విద్యానికేత పాఠశాల డైరెక్టర్ ఎన్.వి.రామరాజు తెలిపారు. కొవ్వూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరపున పాల్గొనున్నాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు, ఎంఈవో పి.వి. ప్రసాదరావు లు అభినందించారు.

## గాంధీనగర్ గ్రంథాలయంలో అవినీతిపై అవగాహన కార్యక్రమం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజలందరూ అవినీతిపై అవగాహన కలిగి ఉండాలని, అవినీతి రహిత సమాజ స్థాపనకు ముందుకు రావాలని లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద పార్క్‌లో గల గాంధీ నగర్ శాఖా గ్రంథాలయంలో శనివారం నాడు విజిలెన్స్ అవగా హన వారోత్సవాల కార్యక్రమం సందర్భంగా పాఠకులకు అవినీతిపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రంథాలయ పాఠకు లతో అవినీతి పాల్పడనని,సమాజంలో అవినీతికి పాల్పడేవారిని ప్రోత్స హించనని, అవినీతి రహిత సమాజ స్థాపనకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు కూటమి నేతల భరోసా, నిత్యావసరాల పంపిణీ





**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** తుఫాను బీభత్సంతో జీవనోపాధి కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు తమ కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ గట్టి హామీ ఇచ్చారు. మత్స్యకారుల కష్టాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని, వారి సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామని ఆయనతోపాటు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, టీడీపీ సీనియర్ నేత నులుకుర్తి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డా. చప్పిడి వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు భరోసా ఇవ్వడం తమ ప్రభుత్వ ధర్మమని వారు నొక్కి చెప్పారు. కాకినాడ రూరల్ మండలంలోని నేమాం గ్రామంలో 48 మంది, పోలవరం గ్రామంలో 76 మంది లబ్ధిదారులకు ఉపశమనం అందించగా, సూర్యారావుపేటలో ఏకంగా1,836మంది తుఫాను బాధితులైన మత్స్యకారులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ప్రతి మత్స్యకార కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు, కిలో చొప్పున కందిపప్పు, నూనె, బంగాళా దుంపలు, ఉల్లిపాయలు,పంచదార వంటి ముఖ్యమైన సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు, ఏపీ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ శిరంగు శ్రీనివాసరావు, జనసేన నాయకులు పుల్ల శ్రీరాములు, బీజేపీ నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, ఎంపీడీవో పి.సతీష్, తహసీల్దారు కుమారి తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I, GERA DAVID ANAND SWAROOP father of GERA DAVID ANAND ANURAG (new name) previously called GERA ROJER (old name) resident of D.No.: 64-1B-6, Park road, Treasury colony, Kakinada-533004 now changed my son's name GERA ROJER (old name) to GERA DAVID ANAND ANURAG (new name). Henceforth He will be called as GERA DAVID ANAND ANURAG (new name) for all purposes.



సూర్య www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే సంప్రదించండి. సెల్ : 9032209779

# గిరిజన హక్కుల పోరాట యోధుడు 'బిర్సా ముండా'





రంపచోడవరం, మేజర్ న్యూస్ : గిరిజన హక్కుల కోసం పోరాటం చేసిన భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతిని పురస్కరించుకొని బిర్సా ముండా చిత్రపటానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.స్మరణ్ రాజ్, రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్మన్ యస్.బొజ్జిరెడ్డి, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి సాయి ప్రశాంత్, ఎస్టీ కమిటీ డైరెక్టర్ గొర్లె దేబోరా సునీత తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శనివారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో జన్ జాతీయ గౌరవ దినోత్సవ వేడుక, దర్తి ఆబా బిర్సా ముండా జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.స్మరణ్ రాజ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల నుండి దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిపై అనేకమంది గిరిజన యోధులు పోరాటం చేయడం జరిగిందని, పోరాటం చేసిన వారిని గుర్తించుకొనే బాధ్యత అందరిపై ఉందన్నారు. బిర్సా ముండా గిరిజన హక్కుల కోసం బ్రిటిష్‌వారిపై పోరాటం చేయడం జరిగిందని ఆయన అన్నారు. అల్లూరి సీతారామరాజు ఈ ప్రాంత గిరిజనులతో బ్రిటిష్ వారిపై పోరాటం చేసి ప్రాణాలర్పించారన్నారు. గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈనెల 3వ తేదీ నుండి ఐదో తేదీ వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలం అమలు చేస్తున్న పథకాలు గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులను పాడేరులో జరిగే ఆటల పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్.బొజ్జి రెడ్డి మాట్లాడుతూ ఆదివాసుల పోరాట యోధుడు బిర్సా ముండా 150వ జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈనెల ఒకటో తేదీ నుండి 15వ తేది వరకు ఉత్సవాలు ఏర్పాటు చేయడం గిరిజనులకు సంతోషకరమైన విషయమన్నారు. బిర్సా ముండా చిత్రపటాలు ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా బిర్సా ముండా గురించి విద్యార్థులందరికీ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిటీ డైరెక్టర్ గొర్లె దేబోరా సునీత, రాష్ట్ర మైనార్టీ డైరెక్టర్ షేక్ సుభానీ, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబూ రమేష్, మాజీ శాసనసభ్యులు కోసూరి కాశీ విశ్వనాథ సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ మంగా బొజ్జయ్య, వైఎస్ ఎంపీపీ బాలకృష్ణ, బిజెపి నాయకురాలు స్వప్న కుమారి, ఆదివాసి చైతన్య వేదిక అధ్యక్షులు వెదుళ్ళ లచ్చిరెడ్డి మాట్లాడారు. ముందుగా ఐటీడీఏ కార్యాలయం నుండి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులతో అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెలుగు, ఉద్యానవన శాఖ ద్వారా ఏడు మండలాల గిరిజన రైతులకు సబ్సిడీపై 46 లక్షల 62 వేల రూపాయల వ్యయంతో 36 మంది రైతులకు పవర్ టిల్లర్లు, అదేవిధంగా 12 లక్షల రూపాయలు సబ్సిడీపై 100 ఆయిల్ ఇంజన్లు దరఖాస్తు చేసుకున్న రైతులకు ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం బ్రిటిష్‌వారిపై దేశం కోసం పోరాడిన ద్వారబంధాల చంద్రయ్య నాలుగోతరం వారసులైన ద్వారబంధాల సత్యనారాయణ, ద్వారబంధాల నాగ దుర్గ స్వామిని సత్కరించడం జరిగింది. ఐటీడీఏ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు మంత్రి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సాయం

**– నిత్యావసరాలు, బట్టలు అందజేత**



**రామచంద్రపురం/కోటిపల్లి, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండలం కోటిపల్లి రేవులో జరిగిన అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం సాయంత్రం పరామర్శించారు. అమరావతి నుంచి నేరుగా కోటిపల్లి చేరుకుని అగ్ని ప్రమాద సంఘటనను పరిశీలించి వారికి తన వ్యక్తిగత నిధుల నుంచి రూ.20 వేలు చెక్కు ఆర్థిక సహాయం, నిత్యవసరాలు, బట్టలు అందించి ధైర్యం చెప్పారు. కోటిపల్లి రేవులో ఉన్న హోటల్లో టీ కాసేందుకు గ్యాస్ స్టవ్ వెలిగిస్తుండగా గ్యాస్ సిలిండర్ పేలిపోవడంతో ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు మంత్రికు వివరించారు. స్థానికులు అప్రమత్తమై హోటల్లో ఉన్న మహిళను బయటకు తీసుకురావడంతో తప్పిన ప్రాణ నష్టం.

అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన వల్లెం భాస్కరరావు, ఆయన భార్య వెంకటరత్నం కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి సుభాష్ భరోసా ఇచ్చారు. అగ్ని ప్రమాద సమయంలో ప్రాణ నష్టం జరగకుండా కాపాడిన స్థానిక యువకులను మంత్రి సుభాష్ ఈ సందర్భంగా అభినందించారు. మంత్రి వెంట పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోలవరం ముంపు నిర్వాసితుల పట్ల అలసత్వం ఎందుకు..?

**– ఎటపాక మండలం ముంపు జాబితాలో ఉందా లేదా..?**
**– లేనట్లయితే తిరిగి భద్రాచలం రూరల్ మండలాన్ని యధావిధిగా తెలంగాణలో కలపండి**
**– పోలవరం నిర్వాసితుల జేఏసి ఎటపాక మండలం**



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** ఎటపాక మండలం పోలవరం ముంపులో వుందా? నిర్వసితుల పట్ల ప్రభుత్వం ఎందుకు ఆలసత్వం ఎందుకు అని ఎటపాక అఖిల పక్షం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం, మండల కేంద్రంలో శనివారం ఎటపాక మండలానికి సంబంధించిన పోలవరం నిర్వాసితులు సమస్యల పట్ల మండలంలో పలువురు అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిల పక్షం నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పోలవరం ముంపుకు గురి అవుతున్న 7 విలీన మండలాలలో భాగంగా భద్రాచలం రూరల్ మండలాన్ని నెల్లిపాక మండలంగా మార్చి విలీనం చేసారనీ, నాటి నుంచి నేటివరకు మండలంలో ప్రజలు పరిపాలన పరమైనటువంటి సౌలభ్యం లేక జిల్లా కేంద్రంకు, డివిజన్ కేంద్రంకు వెళ్లాలంటే వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుంది. అదే విధంగా విద్య, వైద్యం కోసం తెలంగాణ ప్రాంతాల మీద ఆధార పడాల్సి వస్తుందని, అసలు పోలవరం ముంపులో ఎటపాక మండలం ఎ కాంటూరు లెవెల్‌లో ఉందో ప్రాజెక్టు అధికారులు స్పష్టీకరణ ఇవ్వాలని కోరారు. ఒకవేళ పోలవరం ముంపులో మండలం లేనియెడల, నిర్వాసితులకు న్యాయం చేయలేని పక్షంలో తిరిగి యధావిధంగా భద్రాచలం రూరల్ మండలాన్ని తెలంగాణలో కలపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పట్ల మండలాలు అఖిలపక్ష నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పూసం రాఘవయ్య, తానికొండ శ్రీనివాస్, గొల్లపల్లి శివబాబు, కంటే రాజు, సున్నం బొజ్జయ్య, జుట్టుపాక బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు వరద ప్రవాహం, గండ పడిన గట్టును పరిశీలించిన తహశీల్దార్





**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో ఏలేరు రిజర్వాయర్ నుండి వస్తున్న వరద నీటి ప్రవాహాంను తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఇరిగేషన్ మరి యు రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రవాహాంను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ నివేదికను అందజేయాలని, ఆమె సూచించారు. దీనిలో భాగంగా శుక్రవారం మండలంలోని వడ్లమూరు గ్రామ పరిధిలో ఏలేరు కాలువ గట్టుకు పడిన గండిని (త్వరితగతిన పూడ్చిన) పరిశీలించడం జరిగింది. ఆమె వెంట వీఆర్వోలు అప్పారావు, అక్షయ్, పంచాయతీ సెక్రటరీ బషీర్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## శృంగార వల్లభ స్వామిని దర్శించుకున్న తహశీల్దార్ వెంకటలక్ష్మీ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తొలి తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభస్వామి వారిని తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి, వేదపండితులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించి, వేదాశ్వీరచనాలు అందజేశారు. దీనిలో భాగంగా మండలంలోని గోరింట గ్రామంలో పెదరామాలయం వద్ద శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకాహం కార్యక్రమంలో ఆమె పాల్గొని, అనంతరం రామాలయంలో సీతారాముల వారిని దర్శించుకున్నారు.

## త్వరలోనే ముమ్మిడివరం ఆర్టీసీ బస్ స్టాండ్ పునఃప్రారంభం

**– డిపో మేనేజర్ డీ.ఎల్.ఎన్. శర్మ**





**అమలాపురం, మేజర్‌న్యూస్ :** ముమ్మిడివరంలో గత కొంత కాలంగా నిరూపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్ స్టాండ్ ను అమలాపురం డిపో మేనేజర్ డీ.ఎల్.ఎన్.శర్మ శనివారం పరిశీలించారు. త్వరలోనే బస్‌స్టాండ్‌ను పునఃప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. బస్ స్టాండ్ సౌకర్యం లేక రోడ్డు పైనే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బస్ స్టాండ్ ప్రయాణికులకు కావాల్సిన సదుపాయాల ఏర్పాటు, బస్సుల రాకపోకలకు అవసరమైన రోడ్లు, బస్ స్టాండ్ భవనం అభివృద్ధి పనులు పూర్తి చేసి త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువస్తామని డీఎం తెలిపారు.

ఇప్పటివరకు బస్ సౌకర్యం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, వారి ఇబ్బందులను దృష్ట్యా బస్ స్టాండ్‌ను పునఃప్రారంభించి బస్ స్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యం కొరకు అనేక రకాలైన వసతులు ఏర్పాట్లు చేయడానికి ఇంజనీరింగ్ సిబ్బందితో ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు కూడా ప్రారంభించామని డీఎం శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి అధికారులు వరలబాబుతో పాటు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. బస్ స్టాండ్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవడంపై ముమ్మిడివరం నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# త్వరలోనే నిడదవోలులో మార్కెట్ యార్డు, రైతుబజార్ ఏర్పాటు

**– రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** త్వరలోనే నిడదవోలులో మార్కెట్ యార్డు, రైతుబజార్ ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇప్పటికే సంబంధిత స్థలాన్ని నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ కేటాయించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. శనివారం నిడదవోలు పట్టణంలోని రంగా సుబ్బారావు శ్రీమతి సత్యవతి కాపు కల్యాణ మండపం నందు జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరై శుభాకా ంక్షలు తెలిపారు. ఇటీవల కూటమి ప్రభుత్వం భర్తీ చేసిన నామినేటెడ్ పదవుల్లో నిడదవోలు నియోజకవర్గ అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా టీడీపీకి చెందిన గాలింకి జిన్నాబాబు, వైస్ ఛైర్మన్‌గా జనసేనకు చెందిన పువ్వల రతీదేవి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌లో అపరిష్కృతంగా ఉన్న సమ స్యల పరిష్కారానికి, రైతాంగం సమస్యల పరిష్కారానికి నూతన వ్యవ సాయ మార్కెట్ కమిటీ కృషి చేయాలని సూచించారు. ఎక్స్ అఫీషియో ఛైర్మన్‌గా ప్రభుత్వానికి, కమిటీకి మధ్య వారధిగా తాను నిలబడతానని భరోసానిచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. లక్ష్యానికి మించి ధాన్యం సేకరించి రైతాంగానికి మేలు చేశామన్నారు. కేవలం 48 గంటల్లోనే సేకరించిన ధాన్యానికి ఖాతాలో నగదు జమ చేశామన్నారు. గత ప్రభుత్వం ధాన్యం బకాయిపెట్టిన రూ. 1684 కోట్లను కూడా చెల్లించామన్నారు.

**–రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులు తెచ్చిన తొలి ఎమ్మెల్యే, మంత్రిని తానే:మంత్రి కందుల దుర్గేష్**

రాష్ట్రవ్యాప్తంగా రూ. 11కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు తీసుకొచ్చిన తొలి ఎమ్మెల్యేను తానని మంత్రిదుర్గేష్ చెప్పారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్అండ్‌బి మంత్రి జనార్ధన్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసి నిడదవోలు నియోజకవర్గంలో వివిధ రూపాల్లో రహదారుల అభివృద్ధికి నిధులు తీసుకొచ్చానని తెలిపారు. త్వరలోనే మొంథా తుఫాన్ ధాటికి దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరిస్తామని, అదే విధంగా ప్రధాన రహదారులు అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. పుంత రోడ్లు,డ్రైన్ల నిర్మాణం చేపడతామన్నారు. ఇప్పటికే నిధులు సమీకరిస్తున్నామన్నారు. ఎంపీ పురందేశ్వరీ ల్యాడ్స్ ద్వారా కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం రోడ్ల విషయంలో తట్టెడు మట్టికూడా వేయలేదని, వారికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు.

**–తాను ఎప్పటికీ ప్రజాసేవకుడినే:మంత్రి కందుల దుర్గేష్**

తనని ఎమ్మెల్యేతో పాటు మంత్రిని కూడా చేసిన ప్రాంతం నిడదవోలు నియోజకవర్గమని మంత్రి దుర్గేష్ అన్నారు. తాను ప్రజాసేవకుడిగానే ఉంటానని గుర్తుచేశారు. ప్రజలకు బాసటగా నిలుస్తానన్నారు. తుఫాన్ సమయంలో ప్రజలకు దగ్గరగా ఉండి అత్యుత్తమంగా సేవలు అందించిన ఐదారుగురు మంత్రులకు సీఎం చంద్రబాబు నాయుడు సన్మానం చేశారని అందులో తాను ఒకడినని అన్నారు. తనను అభినందించి మెమొంటో అందించినట్లు తెలిపారు.

**–కూటమి కలిసే ఉంటుంది..కూటమిలో అన్ని పార్టీలకు సమ ప్రాధాన్యతనిస్తున్నాం:మంత్రి కందుల దుర్గేష్**

కూటమి ప్రభుత్వం భర్తీ చేసిన నామినేటెడ్ పదవుల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు సమ ప్రాధాన్యముందన్నారు. కూటమి అంటే పంతానికి, పట్టింపులకు పోయేది కాదని సామరస్యపూర్వకంగా సమస్యలను పరిష్కరించుకునేదన్నారు. పదవుల పంపకంలో గానీ, ఇతరత్రా విషయాల్లో పట్టువిడుపులతో ముందుకెళ్తూ జనసేనాని పవన్ కళ్యాణ్ కోరిక మేరకు 15 ఏళ్ల పాటు కూటమి కలిసి మెలిసి ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. కూటమి మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నించేవారికి కలిసి మెలిసి ఉండి గట్టి సమాధానం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్థికంగా ఇబ్బందులున్నప్పటికీ విజనరీ సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో, పేదల మొఖంలో చిరునవ్వులు చూడాలన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీల సారథ్యంలో అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణం , అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. హామీలను నెరవేరుస్తున్నామన్నారు.

**–విపత్తు వస్తే బెంగుళూరు ప్యాలెస్ లో తలదాచుకున్న వ్యక్తి జగన్ :మంత్రి కందుల దుర్గేష్**

ప్రకృతి విపత్తులు వస్తే అక్కడికే వచ్చి వాలిపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు చంద్రబాబునాయుడైతే, బెంగుళూరు ప్యాలెస్ లో తలదాచుకున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని మంత్రి దుర్గేష్ విమర్శించారు. అనవసరంగా వైసీపీ నేతలు చేసే విమర్శలను తిప్పికొట్టాలన్నారు. దుష్ప్రచారాలు వస్తే సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు. కూటమి ప్రధాన శత్రువు వైఎస్సార్సీపీ అన్నారు. ఈ సందర్భంగా మహాభారతంలోని ఒక సన్నివేశాన్ని సందర్భంగా ఉదహరించారు. తనను అనేక కమిటీల్లో కూటమి ప్రభుత్వం భాగస్వామిని చేసిందన్నారు. ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ చేస్తున్న అనేక కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబునాయుడు తనను భాగస్వామిని చేశారన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో కలిసి పనిచేసే నాయకత్వం కూటమి ప్రభుత్వానిదన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్స్‌కి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి -ఎస్‌టియుఏపీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు మరియు ఫ్యాప్టో చైర్మన్ ఎల్ సాయి శ్రీనివాస్ నవంబర్ ఒకటో తేదీ శనివారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలోని కానూరు, ముక్కామల, ఖండవల్లి, మల్లేశ్వరం, కాకరపర్రు గవర్నమెంట్ హై స్కూల్ పెరవలి పి వేమవరం ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల టెట్ మినహాయింపు పై ఇప్పటికే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసామని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై రివ్యూ పిటిషన్ వేయాలని ఈ విషయమై విద్యాశాఖ మంత్రి ముఖ్యమంత్రి చొరవ చూపాలని తెలియజేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఆర్థిక బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని సర్వీస్ రూల్స్ పరిష్కరించి పదోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డేనియల్ బాబు లక్ష్మణ్ ఆర్థిక కార్యదర్శి అర్జునుడు, త్రినాధ్ బాబు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాకరపర్రు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు పదవి విరమణ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# ప్రభుత్వ శాఖల్లో అవినీతి నిర్మూలనకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలి

**– సి.సి.ఏ. నిబంధనల ప్రకారం నడుచుకోవాలి**
**– ఏసీబీ డీఎస్పీ ఎం.కిషోర్ కుమార్**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంలో శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో అవినీతి నిరోధక చట్టాలు, ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతలపై ఒకరోజు కార్యశాల నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీబీ డీఎస్పీ ఎం. కిషోర్ కుమార్ మాట్లాడుతూ ం ప్రభుత్వ శాఖల్లో అవినీతి కారణంగా ప్రజలు అనవసర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి స్వచ్ఛత, నిబద్ధత, పారదర్శకతతో విధులు నిర్వర్తించాలన్నారు.

రెవెన్యూ, ట్రెజరీ, పోలీసు, పౌర సరఫరాలు, ట్రాన్స్‌పోర్ట్ తదితర శాఖల్లో ప్రజా సేవలు అందుబాటులోకి రావాలంటే అవినీతి లేని పరిపాలన అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం, ఇంక్రిమెంట్లు లేదా పదోన్నతులు మంజూరు చేసే సమయంలో లంచాలు స్వీకరించడం వంటి చర్యలు తీవ్రంగా పరిగణించ బడతాయని హెచ్చరించారు. సి.సి.ఏ. నిబంధనలను ప్రతి ఉద్యోగి ఖచ్చితంగా పాటించాలనీ, తమ విభాగాల్లో జరుగుతున్న అవినీతి చర్యలపై ఉద్యోగులు కూడా ధైర్యంగా ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల్లో అవగాహన, బాధ్యతాభావం పెంపొందించడమే ఈ కార్యశాల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి ఎం. సుజాత, ఏసీబీ ఇన్స్పెక్టర్లు ఎన్.వి. భాస్కరరావు, డి. వాసు కృష్ణ, వై.సతీష్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఏపీఐడిసి చైర్మన్ శేషారావు



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం నడుపల్లి గ్రామం నందు మరియు నిడదవోలు పట్టణం లో నవంబర్ 1 వ తేదీ శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్లు పంపిణీ చేసిన ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ మాజీ శాసనసభ్యులు మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో తెదేప నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు అవినీతిని అరికట్టడంలో ముందుండాలి

**– పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరిరాజు**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్దాపురం డి.ఎస్.పి డి.శ్రీహరిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు అవినీతిని అరికట్టడంలో భాగమవ్వాలనీ, ప్రజలందరికీ తమ వంతు సహకారంగా అవినీతికి వ్యతిరేకంగా అవగాహన పెంపొందించాలని సూచించారు. ఉద్యోగులంద రూ అవినీతికి తావు లేకుండా అంకిత భావంతో పనిచేయాలని అన్నారు. ప్రతిఏటా విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు నిర్వహించి అవగాహన కల్పించడం సమాజానికి ఎంతో ఉపయోగకరమన్నారు. సైబర్ నేరాల గురించి ఉద్యోగులందరికీ వివరించారు. తమ పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని కోరారు. సమాజంలో జరిగే అవినీతిని ఏ విధంగా గుర్తించాలి, ఏ విధంగా అరికట్టాలి అనే విషయంపై ప్రసంగిస్తూ భారతదేశం ఈరోజు తీసుకుంటున్న వివిధ అవినీతి నిరోధక చర్యల గురించి తెలియ జేశారు. ఈ సందర్భంగా డిజిఎం పవన్ కుమార్ మాట్లాడుతూ, విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల సందర్భంగా పవర్ గ్రిడ్ నిర్వహించిన వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. తదుపరి పెద్దాపురం డి.ఎస్.పి. శ్రీహరిరాజు పవర్ గ్రిడ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పవరగ్రిడ్ మేనేజర్లు కోటేశ్వరరావు, నవీన్, సంస్థ ఉద్యోగులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర కోసం తన ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు త్యాగాలు మరో రానివని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్ప అన్నారు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని సామర్లకోట మఠం సెంటర్ లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి గౌరవ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కంటే జగదీష్ మోహన్, అడబాల కుమారస్వామి, సామర్లకోట మార్కెటింగ్ చైర్మన్ అందుగుల మణి కుమారి బలుసు వాసు,వల్లూరి దొరబాబు, పైన్నీ శ్రీనివాస్, అందుగుల జార్జి చక్రవర్తి కాపువరపు కుమార్, గోల్తి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ఒకటో తేదీన పింఛన్లు అందజేస్తున్న ఘనత చంద్రన్నదే

- టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ శ్రీనివాస్
- సంక్షేమం, అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- ఎటపాక పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, సమర్ధవంతమైన నాయకత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎటపాక పంచాయతీలోని తుర్రంవారిగుంపు, మేడువాయి, రాయిగూడెం, బొజ్జిగుప్ప గ్రామాల్లో శనివారం ఉదయాన్నే ఇంటింటికి తిరుగుతూ అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ శ్రీనివాస్ చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మువ్వ శ్రీనివాస్ మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఒకటో తేదీనే పింఛన్లు అందజేస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతన్నల సంక్షేమం కోసం భరోసా కల్పిస్తూ అన్నదాత పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. నేరుగా ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్న క్రమంలో ప్రతి ఒక్కరి కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా సీఎం చంద్రబాబు నాయుడు నెరవేరుస్తున్నారని, రంపచోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దాంతో కూటమి ప్రభుత్వాన్ని తామంతా ఆశీర్వదించాలని మువ్వా శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, వీఆర్వో రామ్మూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ సక్కుబాయి, సర్వేయర్ పసుపులేటి రాంబాబు, అనుగోజు మురళి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ చేసిన జ్యోతుల



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట గ్రామంలో నిర్వహించిన ఎన్‌టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు జ్యోతుల నవీన్ పెన్షన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఎవరూ ఆర్థికంగా గానీ, సామాజికంగాగానీ వెనుకబడకూడదు అనే ఆలోచనతో అర్హుడైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రతిక్షణం ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని నవీన్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, భూపాలపట్నం ప్రసాద్, కోండ్రోతు శ్రీను, తుమ్మల కిషోర్, బండారు నాని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.50,000లు విరాళం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారా యణ స్వామివారి దేవస్థానంలో వ్రతపురోహితునిగా పనిచేయు చున్న కోటమర్తి సత్యనారాయణ దంపతులు శ్రీ స్వామివారి నిత్య అన్నదాన పథకమునకు రూ.50,000లు విరాళముగా దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావుకి అందజేశారు. మాఘపౌర్ణమి రోజున భక్తులకు అన్నదానం చేయవలసినదిగా దాత కోరినారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అనకాపల్లి ప్రసాదు, కంచిపట్ల రాంబాబు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయానికి కార్తీక శోభ

- చెందన స్వరూపుడు శ్రీ శ్రీనివాసుడు
- భక్త జనంతో పులకించిన వాడపల్లి క్షేత్రం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి క్షేత్రం భక్త జనంతో పులకించింది. చందన స్వరూపుడు శ్రీ శ్రీనివాసుడు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు దర్శనమిచ్చి అభయ ప్రదానం చేశారు. కార్తీక మాసం కావడంతో వేలాది మంది భక్తులు తరలి రావడంతో కార్తీక శోభ సంతరించుకుంది. ఆలయ ఆవరణ అంతా భక్తుల గోవింద నామ స్మరణతో మార్మోగింది. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.60 లక్షలు సమకూరింది. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్ ముదునూరి వెంకట్ రాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## బుర్రిలంకలో కాలువ స్నానాల రేవును ప్రారంభించిన మంత్రి దుర్గేష్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కీ.శే. అన్నందేవుల సూర్యారావు తనయుడు అన్నందేవుల మల్లేశ్వరరావు తన స్వంత నిధులతో తండ్రి జ్ఞాపకార్ధం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలోని కడియం మండలం బుర్రిలంకలో నిర్మించిన కాలువ స్నానాల రేవును మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. స్థానిక గ్రామస్థులకు ఉపయోగకరంగా ఉండేలా స్నానాల రేవును నిర్మించడం ఆనందించదగ్గ విషయమని మంత్రి దుర్గేష్ అన్నారు. ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలు మరెన్నో చేయాలని సూచించారు.

## కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట కలచివేసింది



- విశ్వ హైందవ పరిషత్

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిం దని విశ్వహిందూ పరిషత్ సభ్యులు అన్నారు. ఈ మేరకు పత్రికా విడుదల చేశారు. కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట మూలంగా తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యామని, ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుచున్నామని, బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతో పాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, దేవాదాయ శాఖ అధికారులకు సూచిస్తున్నాని, మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకువచ్చినప్పుడు పోలీసు బందో బస్తుతో పాటు, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని, ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని విశ్వహైందవ పరిషత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుందన్నారు.

# ఆర్డిఒ మాధవికి సిఎంచంద్రబాబు ప్రశంస



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఇటీవల సంభవించిన మొంథా తుఫాను విపత్కర పరిస్థితులలో ముంపు బాధితులకు అండగా నిలిచి ప్రజలకు దగ్గరగా ఉంటూ సకాలంలో సహాయక సేవలం దించి, ప్రభావిత ప్రాంతాల్లో అత్యున్నత సంక్షేమ రక్షణ చర్యలు చేపట్టి, ప్రజానికంలో భద్రత, భరోసా కల్పించడంలో అమలాపురం ఆర్డీవో కొత్త మాధవి ముఖ్య పాత్ర పోషించారు. ప్రజా రక్షణలో ఆర్డిఓ స్ఫూర్తిదాయక విశిష్ట సేవలు అందించిన ఆమె సేవలకు విశిష్ట గుర్తింపుగా ముఖ్యమంత్రి వర్యులు చేతులమీదుగా అవార్డు ప్రధానం చేయడం అభినందనీయం. ప్రకృతి వైపరీత్యాలు, ఇటీవల తుఫాను ప్రభావిత సమయాల్లో ప్రజలను ముంపు ప్రాంతాల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో నిత్యావసరాలు, ఆహారం, వైద్యసహాయం వంటి అనేక సేవలు కల్పించడం, ప్రజలలో భద్రతాభావాన్ని పెంపొందించడంలో ఆర్డిఓ ఆధ్వర్యంలో ప్రభుత్వ సిబ్బంది విశేష సేవలు అందించారు. ప్రభుత్వం ప్రకటించిన ఆర్ధికసాయాన్ని వేగంగా, సమర్థంగా బాధి తులకు అందజేస్తూ ఆర్డిఓ వారి నిబద్ధత, సేవా దృక్పథం మరింత ప్రభావాన్ని చూపింది. ముఖ్యమంత్రి ఆమె ఉజ్వలమైన సేవల్ని ప్రశంసిస్తూ, ఆర్డిఓ వారిని మెచ్చుకొని, డివిజన్ ప్రజల ఉనికి కోసం చేసిన సేవలకు గుర్తింపుగా ప్రత్యేక మొంథా వారియర్ అవార్డు మెమొంటో ప్రశంసా పత్రాన్ని శనివారం అమరావతి నందు ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రధానం చేశారు. ప్రభుత్వం తరఫున ప్రజలకు అనునిత్యం అండగా నిలిచేందుకు నిస్వార్థంగా కృషి చేసే అధికారులకు ఇది స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని సహాయక చర్యలకై ముందుకు వచ్చి సేవలందించడం హర్షనీయం. ప్రజారక్షణలో ఆర్డీవో స్ఫూర్తిదాయక విశిష్ట సేవలు అందించారు.

# గిరిజన స్వాభిమాన ఉత్సవాల ఘన ప్రారంభం

**– భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఉత్సాహభరితంగా జంజాతీయ గౌరవ దినోత్సవం.. జెసి మేఘా స్వరూప్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో గిరిజన స్వాభిమాన ఉత్సవాలు – 2025 ఘనంగా ప్రారంభమయ్యాయి.

ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ పాల్గొని మాట్లాడుతూ – "భగవాన్ బిర్సా ముండా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు. ఆయన ఆశయాలు మనకు స్ఫూర్తి. కష్టంతోనే లక్ష్యసాధనం సాధ్యమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తోంది" అని తెలిపారు. "భగవాన్ బిర్సా ముండా జీవితం మనకు స్ఫూర్తి. ఆయన వంటి మహనీయులు తమ ధైర్యసాహసాలతో గిరిజన సమాజానికి గౌరవం తీసుకువచ్చారు. సమాజ అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు ు ప్రతి వ్యక్తి పాల్గొనడం ద్వారానే సాధ్యమవుతుంది. గిరిజన యువత తమ సామాజిక బాధ్యతను గుర్తించి ముందుకు రావాలి. విద్య, నైపుణ్యం, క్రమశిక్షణ ద్వారా మాత్రమే నిజమైన స్వాభిమానం సాధ్యమ వుతుంది," అన్నారు."ఈ ఉత్సవాలు కేవలం వేడుకలు కాదు, అవి గిరిజన చరిత్ర, సంస్కృతి, వారసత్వం పట్ల గౌరవభావాన్ని పెంపొందించే స్ఫూర్తిదాయక సందర్భాలు. భగవాన్ బిర్సా ముండా ఆశయాలు మనందరికీ మార్గదర్శకం. ఆ ఆశయాల సాకారానికి ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, యువత అంతా కలిసి కృషి చేయాలి," అని మేఘా స్వరూప్ తెలిపారు. నవంబర్ ఒకటి నుంచి – 15 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా గిరిజన అక్షరాస్యత, క్రీడా, సాంస్కృతిక, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలిపారు.

– ప్రధాన కార్యక్రమాలు

నవంబర్ 1: కార్నివాల్ ప్రారంభం, మొక్కల నాటకం, చిత్రపటాలకు పూలమాలలు, ర్యాలీ (ఆర్ట్స్ కళాశాల–వై జంక్షన్) నిర్వహించినట్లూ తెలిపారు.నవంబర్ 4–5: PVTG అవగాహన కార్యక్రమాలు (వాడపల్లి, కొవ్వూరు మండలం)

నవంబర్ 6–8 : అక్షరాస్యత ఉత్సవాలు, కళా– సాంస్కృతిక పోటీలు, క్రీడా పోటీలు (బొమ్మూరు)

నవంబర్ 15 .. భగవాన్ బిర్సా ముండా జయంతి ప్రధాన వేడుకలు (గిరిజన ఆశ్రమ పాఠశాలలు, PMS విద్యాసంస్థలు)

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర రావు మాట్లాడుతూ ఇలాంటి వేడుకల ద్వారా గిరిజన మహానుభావుల ఆశయాలు యువతకు చేరవేయడం, గిరిజన సంస్కృతిని సమాజానికి పరిచయం చేయడమే ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గిరిజన ప్రదర్శన కాఫీ స్టాల్ ద్వారా గిరిజన విద్యార్థులకి ఆర్థికంగా చేయూత అందించడం జరుగుతోందని వెల్లడించారు. ఈ స్టాల్ అందరినీ ఆకట్టుకుంటున్నట్లు తెలిపారు. గిరిజన సంప్రదాయ నృత్యాలు, ప్రదర్శనలు, ర్యాలీతో విద్యార్థులు కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి, బిసి సంక్షేమ అధికారి బి. శశాంక, రేలంగి శ్రీదేవి, నర్సిపల్లి హారిక, తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, సమతం గన్నయ్య, అద్దాల కుమార్ బాబు, ఉసురుమర్తి రామారావు, దార ఏసురత్నం, ఎక్సైజ్ నారాయణ, ఎల్ ఐ సి శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, వసతి గృహాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఎస్.ఐ చొరవతో రోడ్డు గుంతలు పూడ్చివేత



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణ0 లో బడేలమ్మ చెరువు వద్ద ఏర్పడిన పెద్ద ఎత్తున గుంతలను ట్రాపిక్ ఎస్. ఐ అడపా గరగరావు చొరవ తీసుకుని గుంతలను పూడ్చి వేశారు.డి.ఆర్. డి. ఎ కార్యాలయం వద్ద రోడ్డు పై గుంతలు ఉండగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అవి మరింత ప్రమాదకరంగా మారాయి.దీంతో సామర్లకోట ట్రాపిక్ ఎస్. ఐ గరగరావు మూడు ట్రాక్టర్ల మట్టిని గుంతలతో వేసి ట్రాపిక్ పోలీసు సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రం పూడ్చి వేశారు.ప్రమాదాలు జరగకుండా గుంతలను పూడ్చిన ట్రాపిక్ ఎస్. ఐ గరగరావు,సిబ్బందిని పలువురు అభినందించారు.

## ఏఎంసి ప్రమాణ స్వీకారంకు భారీగా తరలివెళ్లిన పెరవలి మండలం జనసైనికులు




**పెరవలి,మేజర్న్యూస్ :** పెరవలి మండలం కాకరపర్రు గ్రామానికి చెందిన సంగీత పార్వతి నాగేశ్వరావుకు ఇటీవల ఏఎంసీ డైరెక్టర్ గా నియమించిన సంగతి విదితమే. నిడదవోలు కాపు కల్యాణమండపం లో జరిగిన ఏఎంసి కార్యవర్గం ప్రమాణస్వీకారం కు డైరెక్టర్ సంగీత పార్వతి నాగేశ్వరావు కు పెరవలి మండలం జనసైనికులు మద్దతు తెలుపుతూ నవంబర్ ఒకటో తేదీ శనివారం భారీగా 100 బైక్లు, 12 కార్ల ర్యాలీ తో నిడదవోలు తరలి వెళ్లారు. ముందుగా కాకరపర్రు, కానూరు దేవాలయాల్లో కొండలమ్మా వారికీ కొబ్బరికాయ లు కొట్టి బయలుదేరారు.ఈ ర్యాలీ కు పెరవలి మండలం జనసేన అధ్యక్షులు పిప్పర రవి, మండల టీడీపీ అధ్యక్షులు అతికాల శ్రీను లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెరవలి మండలం జనసేన అధ్యక్షులు పిప్పర రవి మాట్లాడుతూ జనసేన కు మహిళలు అధిక సంఖ్య లో మద్దతు తెలిపారని, వారికి నామినేటెడ్ పోస్ట్ లలో న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో మధ్య తరగతికి చెందిన విద్యావంతురాలు సంగీత పార్వతిని నియమించారని అన్నారు. టీడీపీ అధ్యక్షులు అతికాల శ్రీను మాట్లాడుతూ పెరవలి మండలంలో కూటమి ఐకమత్యం గా బలంగా ఉందని, రాబోయే రోజుల్లో మరిన్ని నామినేటెడ్ పదవులు పెరవలి మండలం కు వస్తాయని అన్నారు. ఈకార్యక్రమంలో మండలం లో సోసైటీ అధ్యక్షులు నందిప చక్రవర్తి, దేవా పవన్, పెన్మాత్స మధు,పెరవలి జడ్పీటీసీ కొమ్మిశెట్టి రామంజని, మండల నాయకులు తులా చినబాబు, సంగీత నాగు, రేలంగి రాజేష్, కోటిపల్లి మురళీ, కోలా సీతయ్య నాయుడు,ప్రత్తిపాటి ప్రసాద్,భార్గవ్ రెడ్డి,సత్తిబాబు, పురుషోత్తం,పూడి శంకర్, %ఎష్ట్ర%. మూర్తి,సాయి, రాంబాబు, గణేష్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం,మేజర్న్యూస్:** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసి యున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకో వడం జరిగింది. ఈ సందర్భ ంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,69 ,700/–, అన్నదాన విరాళాల ద్వారా రూ.1,09, 339/–లు, కేశఖండన ద్వారా రూ.6,480/–, తులాభారం ద్వారా రూ.600/– లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.26,655/– మొత్తం రూ.4,12, 774/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండి తులు పెద్దింటి నారాయణా చార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గండేపల్లి పదవ తరగతి పరీక్ష కేంద్రం సందర్శన

**– డీఈవో పిల్లి రమేష్**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** జిల్లా విద్యా శాఖధికారి పిల్లి రమేష్ గండేపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈసంద ర్భంగా స్కూల్ నందు మధ్యాహ్న భోజనం నిర్వాహకులుతో మాట్లాడి పలు సూచనలు చేసి, విద్యార్థులు ను భోజనం రుచిగా వుందా అని అడిగి తెలుసుకున్నారు.పాఠశాల యందు మార్చి నెల లో జరిగే పబ్లిక్ పరీక్షలు కు సంభందించి వసతి సౌకర్యం, ఫర్నిచర్ లభ్యత, త్రాగు నీరు, టాయిలెట్ మరియు విద్యుత్ సౌకర్యాలు గురించి తనిఖీ చేసారు. తదంతరం ఉపాధ్యాయులుతో సమావేశమై ఉపాధ్యాయుల హ్యాండబుక్స్,మార్కుల పుస్తకాలు, విద్యార్థులు యొక్క అస్సెస్మెంట్ బుక్స్ పరిశీలించి తగుసూచనలు చేసారు.పాఠశాల రికార్డ్స్ తనిఖీ చేసారు.పదవ తరగతి విద్యార్థులుతో పరీక్షల సన్నద్ధత పై చర్చించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డివైఇఓ ప్రభాకర్ శర్మ, ఎంఈఓలు కె హెచ్ నాయక్, వెంకటరెడ్డి, డిసిఈబి సెక్రటరీ వెంకట్రావు పాల్గొన్నారు.

# కిర్రాబు ఆనకట్ట నిర్మాణం చేపట్టాలి

**– ప్రాజెక్టులు మరమ్మతులకు నిధులు విడుదల చేయాలి**

**– ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి**



**రాజవొమ్మంగి,మేజర్న్యూస్:** మండలప్రజల చిరకాల వాంఛ కిర్రాబు మదేరు కాలువపై ఆనకట్ట నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే & రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి కోరారు. ఈ మేరకు ఏలూరు జిల్లా వేలేరుపాడులోశనివారం పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ మరియు పునరావాసం కార్యక్రమం నిర్వహించారు. పోలవరం భూసేకరణ మరియు పునరావాసం కొరకు ప్రభుత్వం రూ:1000/–కోట్లు నిధులు విడుదల చేసింది. దానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి మదేరు కాలువపై వంతెన నిర్మించాలని వినతి పత్రం అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.. దాని ద్వారా కలిగే ప్రయోజనాలు పై వివరించారు. వేలాది మంది గిరిజన మరియు గిరిజనేతర రైతులకు ఎంతో ఉపయోగపడే దీనిపై గతంలో ప్రభుత్వం సర్వే కూడా చేపట్టినట్లు తెలిపారు. అలాగే దాని ద్వారా సాగునీరు, తాగునీరు కూడా అందించే ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే ఇప్పటికే ఉన్న కొన్ని నీటిపారుదల శాఖ కు చెందిన ప్రాజెక్ట్ ల మరమ్మత్తుల కొరకు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే శిరీష భాస్కర్ కోరారు.

# తుఫాన్ బాధితులకు గొర్లె నాగేశ్వరరావు ఆర్థిక సహాయం తాత్కాలిక నిలుపుదల



**శంఖవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలో మొంథా తుఫాన్ భారీ వర్షం కారణంగా ఇండ్లకు నష్టం సంభవించిన బాధితులకు, తుఫాన్ కారణంగా కుటుంబ జీవనం గడవడం కష్టమై సహాయం కోసం ఎదూరు చూస్తున్న 20 మంది నిరుపేద వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు తదితరులకు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు, విజయవాడ రైల్వే డివిజన్ వినియోగదారుల సలహా మండల సభ్యులు గొర్లి నాగేశ్వరరావు తన సొంత సొమ్ముల నుంచి ఒక్కో కుటుంబానికి రూ.1,500 విలువ చేసే 26 కేజీల బియ్యం బస్తాలను, రూ. 5,000 నగదు చొప్పున శనివారం పంపిణీ చేయాలని తలపెట్టిన సహాయ కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడింది. ఈ సహాయాన్ని అందించాలని గత మూడు రోజులుగా ప్రణాళి కాబద్ధంగా కృషి చేస్తూ కత్తిపూడి పాత కొత్తూరు 8 వార్డులో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు పంపిణీ చేయాలని ఉదయం 8 గంటల నుంచీ గొర్లి నాగేశ్వరరావు సన్నహాలు చేస్తుండగా తీరా పంపిణీ సమయం 3 గంటలు దగ్గర పడ్డాక రాష్ట్ర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గం పార్టీ బాధ్యతలను తాత్కాలిక ప్రాతిపదికన నిర్వహిస్తున్న మేడిశెట్టి సూర్య కిరణ్ (కత్తిపూడి బాబి) వర్గం కార్యక్రమ నిర్వహణ, సాయం పంపిణీలకు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాదు.. కాదు... మాట ఇచ్చాం గనుక ససేమిరా పంపిణీ చేసీ తీరాల్సిందేనని గొర్లి నాగేశ్వరరావు వర్గం తీర్మానించుకుని భీష్మించుకు కూర్చుంది. ఫలితంగా రెండు వర్గాల మధ్య పరస్పరం వాగ్యుద్ధం జరిగింది. ఇంతలో అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్సై సురేష్ బాబు, ఆయన బృందం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా సామరస్య పూర్వకంగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తే దానికి ఏ వర్గమూ వెనక్కి తగ్గలేదు. దీంతో విషయం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మల బాబు దృష్టికి వెళ్లింది. ఆయన నాగేశ్వరరావుతో చరవాణీలో మాట్లాడి వప్పించడంతో ఈ రోజు పంపిణీ చేయాల్సిన మొంథా తుఫాను బాధితుల సహాయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు, తర్వాత ఎప్పుడు పంచేదీ తెలుపుతామని గొర్లె నాగేశ్వరరావు చివరకు తీవ్ర నిరాశతో సాయంత్రం 5.45 గంటలకు ప్రకటించారు. దీంతో సమస్య సామరస్యంగా పరిష్కారం అయ్యింది. పేదలకు పెట్టనివారు ఎలాగూ పెట్టడం లేదు. పెట్టేవారినీ పెట్టనీయడం లేదు అంటూ లబ్దిదారులు, పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన నాగేశ్వరరావు వర్గం పెదవి విరుస్తూ వెనుదిరిగారు.

ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల కార్యదర్శి నల్లల రామకృష్ణ, కాకినాడ జిల్లా టెలికమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ, పార్లమెంటరీ కమిటి సభ్యులు రావూరి వెంకటేశ్వరరావు, పార్లమెంటరీ కమిటి సభ్యులు గౌతు లక్ష్మి, ప్రత్తిపాడు నియోజకవర్గం ఐటి కోఆర్డినేటర్ సత్యంశెట్టి రాజేష్, మండపం జనసేన నాయకులు పోలం వెంకటరత్నం, పోలం పద్మ, సీనియర్ నాయకులు వేల్పుల నరసింహమూర్తి, సుంకర వెంకటసూరి, చాగంటి రాజులు, చాగంటి అప్పారావు, యూ.జే.పురం గ్రామ అధ్యక్షుడు వట్టి కోళ్ల దొరబాబు, తేట కాయల అంజి, వీర మహిళ బొడ్డు అప్పలరాజు కొత్తూరు ఉపాధ్యక్షుడు పరిసిన శివ, ముప్పిన శివ, పులపర్తి వేణు, మర్పురెడ్డి హరీష్, నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఇరు వర్గాల జనసైనికులు పాల్గొన్నారు.



# డిప్యూటీ ఎంపీడీవోగా పి.వి.ఆర్.కె.రాజు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం డిప్యూటీ ఎంపీడీవోగా పి.వి.ఆర్.కె. రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన మామిడికుదురు మండలం ఈదరాడ గ్రామ పంచాయతీ గ్రేడ్ -1 కార్యదర్శిగా పనిచేసి పదోన్నతిపై ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్.వెంకటరామన్‌ను కలిశారు.అనంతరం మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరూ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

# ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు సీఎం చంద్రబాబు

**- ఎన్టీఆర్ భరోసాతో పేదల బతుకులకు ఆసరా**
**- పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**

**కాజులూరు/ కె.గంగవరం, మేజర్ న్యూస్ :** ప్రతి కుటుంబానికి పెద్ద కుమారునిలా సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నారని, నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. మంత్రి సుభాష్ ఆదేశాలు మేరకు శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలోని కాజులూరు మండలం కోలంక, కుయ్యేరు గ్రామాల్లో, అలాగే కె.గంగవరం మండలంలోని బాలాంత్రం, పేకేరులో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం పథకం, అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చా మన్నారు.



అలాగే ఆటో డ్రైవర్ ల సేవలో పథకం కూడా అమలు చేసాం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విచాప్రచారం చేస్తుందని అన్నారు. ఆ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు సత్యం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మండల టీడీపీ అధ్యక్షులు చావ్వాకుల నారాయణమూర్తి, కె.గంగవరం మండలం టీడీపీ అధ్యక్షులు మేడిశెట్టి రవి కుమార్, స్వచ్ఛ భారత్ డైరెక్టర్ సలాది రమేష్, డీసీ లు, కాజులూరు ఎంపీడీఓ జె.రాంబాబు, కూటమి పార్టీ నాయకులు, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉప్పాడ తీరప్రాంతాన్ని పరిశీలించిన బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ శనివారం యు.కొత్తపల్లి మండలంలో పర్యటించారు. ముందుగా ఉప్పాడ సెంటర్లో బీసీలతో ఆయన బీసీలు పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత కార్మికులను ప్రతి ఒక్కరిని ఈ తుఫాన్ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన అన్నారు. ఉప్పాడ సముద్ర తీర ప్రాంతాన్ని పరిశీలించారు. మొంథా తుఫాను ప్రభావంతో ఉప్పాడ బీచ్ రోడ్డు చిధ్రంగా మారడంతో బీచ్ రోడ్డును గృహాలు కోల్పోయిన మత్స్యకారులను పరామర్శించి అక్కడి స్థితిగతులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, ఉపముఖ్యమంత్రి మత్స్యకారులకు చేసిందేమీ లేదన్నారు. అరికట్టడం మానేసి నేరుగా సముద్రంలోకి వెళ్లి అరికడతాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మత్స్యకారుల సమస్యలు మత్స్యకారులతో కలిసి వారి అనుబంధాలను పంచుకున్నప్పుడే వారి బాధలు తెలుస్తాయన్నారు. తుఫాను సమయంలో సముద్ర తీరు ఏ విధంగా ఉంటుంది ఆటుపోట్ల సమయంలో ఏ విధంగా ఉంటుందనేది సాగర్ కల్చర్ అసోసియేషన్ చైర్మన్ దాసరి సతీష్ రాజా వివరించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ బీసీవై పార్టీ ఇన్చార్జి శీరం శ్రీను, ఈగల నాని యాదవ్, గింజల కృష్ణ యాదవ్, గింజల రాజు యాదవ్ తదితరులు మత్స్యకారుల స్థితిగతులను బీచ్ రోడ్డు ధ్వంసమైన విషయం రామచంద్ర యాదవ్‌కి తెలియజేశారు. తొలుత గింజల కృష్ణ యాదవ్ రామచంద్ర యాదవ్ ను పూలమాలతో అలంకరించి దుస్సాలువతో సత్కరించారు.

# శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,80,000లు విరాళం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వ్యక్తి అన్నదాన పథకానికి రాజమండ్రి వాస్తవ్యులు రామ్ మాణిక్య దంపతులు రూ.1,80,000లు విరాళంగా దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్‌కి అందజేశారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 30వ తారీఖున అన్నదానం జరిపించాలని దాత కోరినారు. దాతలు దేవస్థానం అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అనకాపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన ఏకాహం



**- పాల్గొన్న పలు భజన సమాజాలు**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో పెదరామాలయం వద్ద స్వస్తి శ్రీ ఛాంద్రమాన శ్రీ విశ్వవసు నామ సంవత్సర కార్తీక ఏకాదశి పురస్కరించుకుని శనివారం ఉదయం నుంచి శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాదరావు, శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు గోవిందవర్జుల శ్రీనివాసశర్మ పర్యవేక్షణలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఈ ఏకాహం పూజా కార్యక్రమాలతో ప్రారంభమై అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ ఏకాహంలో పలు భజన సమాజాల సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించడమే కాకుండా గిరిజనుల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు భగవాన్ బిర్సా ముండా అని ట్రైనీ కలెక్టర్ మానీషా పేర్కొన్నారు. శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని భగవాన్ బిర్సా ముండా చిత్ర పటాన్ని ట్రైనీ కలెక్టర్ మానీషా, జిల్లా ఎస్టీ సంక్షేమ, సాధికారిత అధికారి ఎన్.నాగమల్లేశ్వరరావు, కేఆర్‌ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి ఇతర అధికారులు పూలమాలలతో అలంకరించారు.

ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మానీషా మాట్లాడుతూ..19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్, ఝార్ఖండ్ ఆటవిక ప్రాంతాల్లో బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి భగవాన్ బిర్సా ముండా సారథ్యం వహించారన్నారు. ఆయన 22 ఏళ్ల వయసులోనే బ్రిటీషర్లపై తిరుగుబాటు చేయడం ద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ప్రముఖ వ్యక్తిగా నిలిచారని ట్రైనీ కలెక్టర్ మానీషా కొనియాడారు.

ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎన్.నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ.. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు పురస్కరించుకుని గిరిజన సమాజ చరిత్ర, వారసత్వం, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా ఈ నెల 01 నుంచి 15 వరకు ఉత్సవాలు యువతకు స్ఫూర్తినిచ్చేలా నిర్వహిస్తున్నమన్నారు. కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ,రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో "భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి జంజాతీయ గౌరవ దినోత్సవం" సందర్భంగా నవంబర్ 01 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లాలో జన్ జాతీయ గౌరవ దినోత్సవం ఉత్సవాలు - 2025 ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసేమన్నారు. నవంబర్ 01న భగవాన్ బిర్సా ముండా, ఇతర స్వాతంత్ర్య సమర యోధులు జ్ఞాపకార్థం మొక్కల పెంపకం కార్యక్రమం, గిరిజన స్వాతంత్య పోరాట యోధుల చిత్ర పటాలకి పూలమాలలు అలంకరణ, కార్నివాల్ ప్రారంభోత్సవంకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమాలలో కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్ మోహన్ గిరిజన సంక్షేమశాఖ కార్యాలయం సిబ్బంది, కలెక్టరేట్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజప్ప

**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో శనివారం ఉదయం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అనంతరం ఫించన్లు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మరియు మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు,మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, కూటమి నాయకులు రంధి సత్యనారాయణ, యాళ్ళ వీరబాబు, ఎండి ఆరిఫ్ ఆలీ,వంగలపూడి సతీష్, శెట్టి శ్రీను, మున్సిపల్ మరియు సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను (రూ.60,016/-, సత్యంశెట్టి వీరవెంకట సత్యనారాయణకు) అందజేయడం జరిగింది. గట్టం రవణమ్మకు చెవిటి మిషన్ మరియు సామాజిక ఫించను పంపిణీ ఎమ్మెల్యే చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం, ఎంపిడిఓ కె.వెంకట సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,టిడిపి నాయకులు ఎలిశెట్టి నాని, దవులూరి రాజేష్,మాదిరెడ్డి రామకృష్ణ, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# భద్రావతిలో 3 నుండి సుధా మంగళ మహోత్సవాలు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జగద్గురు శ్రీమన్మధ్వాచార్య మూల మహాసంస్థాన శ్రీ ఉత్తరాది మఠం పీఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామి స్వీయ పర్యవేక్షణలో నిర్వహించబడుతున్న శ్రీ జయ తీర్థ విద్యాపీఠం ఆధ్వర్యంలో ఈ నెల మూడో తారీకు నుండి తొమ్మిదో తారీఖు వరకు కర్ణాటక రాష్ట్రంలో భద్రావతి లో శ్రీమన్యాయ సుధా మంగళ మహొత్సవ కార్యక్రమం మరియు ఎనిమిదవ తారీకున శ్రీ సత్య ప్రమోద తీర్థ పాదుకా మహాసమారాధన కూడా నిర్వహిస్తున్నారని మద్వ పురోహితులు యాతగిరి మద్వేష్ తెలిపారు. ఈ విశేష కార్యక్రమాలను దర్శించుకునేందుకు తాను కూడా పాల్గొంటున్నట్లు తెలిపారు.



సుధా మంగళ కార్యక్రమం ఆధ్యాత్మిక ప్రపంచానికి శుభకరమని ప్రస్తావించారు. శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు ప్రాంతాలలో శ్రీమన్యాయ సుధా మంగళ మహొత్సవ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ ఆధ్యాత్మిక సమాజా పరిరక్షణకు వేద పండితులను అందజేస్తున్నారని మద్వేష్ వివరించారు. వీరి ద్వారా మధ్వ మత అభివృద్ధితో పాటు నిత్యము ప్రవచనాలు మరియు ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుం దన్నారు. శ్రీ జయతీర్థ విద్యా పీఠ ఉపకులపతి అనేక మధ్వ గ్రంథాల రచయిత పరిశోధకులు సుధా పండితులు శ్రీ రంగాచార్ గుత్తల్ మరియు ప్రిన్సిపాల్ సుధా పండితులు సత్యధ్యానాచార్ కట్టి, సుధా పండితులు విద్యాధీశాచార్ గుత్తల్ స్వీయ పర్యవేక్షణ విద్యార్థులలో తీర్చిదిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచడం ద్వారా సుశిక్షితులైన వేద పండితులు సమాజానికి అందించబడు తోందని ఇది మనకి భగవంతుడిచ్చిన అదృష్టం గాను ప్రతి ఒక్కరూ భావించాల్సిందిగా మద్వేష్ అన్నారు.ఈ సుధా మంగళం అనంతరం ఉడిపి క్షేత్రానికి చేరుకొని శ్రీకృష్ణ పరమాత్మని దర్శించుకోవడం మరియు శ్రీ పుతిగ పీఠాధిపతులు శ్రీ సుగునేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలో కోటి గీత లేఖన యజ్ఞ కార్యక్రమములో శ్రీమద్ భగవద్గీత రచించిన పుస్తకాన్ని స్వామీజీకి సమర్పించనున్నట్లు మద్వేష్ తెలిపారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం పురస్కరించుకుని పట్టణం నుండే కాకుండా చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాల నుండి వందలాది సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. భక్తుల దర్శనానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కె.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

# బాలికపై అత్యాచార నిందితుడు అరెస్టు

**- మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీసులు**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఐ.పోలవరం మండలం బాణాపురం గ్రామంలో జరిగిన మైనరు బాలిక అత్యాచార ఘటనలో పోలీసులు నిందితుడిని శనివారం అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా అమలాపురం డిఎస్పి టి ఎస్ కె ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ అత్యాచార ఘటనపై పూర్తి విచారణ చేపట్టామని, బాలికపై నిందితుడు రాయపురెడ్డి సత్య వెంకటకృష్ణ (బాబీ) ఆరుసార్లు లైంగి దాడికి పాల్పడ్డాడని, ఇంకా చాలా మందిని ఇతను ఇలాగే చేసినట్లుగా తెలియవచ్చిందని, వారెవరూ ముందుకు రాకపోవడంతో ఒక బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకే కేసు నమోదు చేసామని తెలిపారు. నిందితుడికి నేర చరిత్ర ఉందని, గతంలో ఇతను మోటారు సైకిళ్ల దొంగతనం, దొంగనోట్ల మార్పిడి కేసులు నమోదు అయ్యాయని, ఇతనిపై సస్పెక్ట్ షీట్ ఉడేదని తరవాత ఇతనిపై సస్పెక్ట్ షీటును తొలగించామని అన్నారు. ఇతను ఐ.పోలవరం హైస్కూలులో విద్యాకమిటీ కోఆప్షన్ సభ్యుడిగా ఉన్నాడని, తండ్రి కంటే పెద్దవయసులో ఉండి బాలికపై ఇతను చేసిన అఘాయిత్యం క్షమించరానిదని అన్నారు. ఇతనిపై ఐ.పోలవరం పోలీసు స్టేషనులో వెంటనే సస్పెక్ట్ షీటును తెరుస్తున్నామని, ఇతనిని కోర్టులో హాజరుపరుస్తామని, నేరం రుజువైతే జీవితఖైదు పడుతుందని అన్నారు. మీడియా సమావేశంలో ముమ్మిడివరం సీఐ ఎం.మోహనకుమార్, ఐ.పోలవరం ఎస్ఐ ఎం.వి.వి. రవీంద్రబాబు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాజవరం గ్రామానికి చెందిన తిరుమలనాదుని రాముడు (50) అను వ్యక్తి అప్పుల బాధ తాళలేక పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఎస్ఐ ఎస్.రాము కథనం ప్రకారం తిరుమలనాధుని రాయుడు గ్రామంలో ఎక్కువ మొత్తంలో అప్పులు చేశాడు. అవి తిరిగి తీర్చే స్తోమత లేక గురువారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గుర్తించి చికిత్స నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాము తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ కార్యక్రమం శనివారం తెల్లవారుజాము నుండే సచివాలయ సిబ్బందిలబ్ధిదారులకు ఇళ్ల వద్ద అందజేశారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు, బూత్ కన్వీనర్లు, ఇన్చార్జిలు పాల్గొన్నారు. సీఎంచంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల ప్రకారం పాల్గొన్నట్లు కూట మి నాయకులు తెలిపారు. ఎంపీడీవో యాదిగిరిశ్వరరావు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# మొంథా తుఫాన్ రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి సీఎం చేతుల మీదుగా అభినందన కార్యక్రమం

- మంత్రి కందుల దుర్గేష్‌ను సన్మానించిన సీఎం చంద్రబాబు నాయుడు
- ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో మంత్రి దుర్గేష్‌ను సైక్లోన్ మొంథా ఫైటర్‌గా గౌరవిస్తూ మెమొంటోతో పాటు సన్మాన పత్రం అందజేత
- సమర్థ పాలన వల్లే ఇది సాధ్యమైందని మొంథా తుఫాన్ ఎదుర్కోవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ రక్షణ చర్యల్లో భాగంగా అత్యుత్తమంగా పనిచేసిన మంత్రులు, అధికార యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ సందర్భంగా శనివారం ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో సైక్లోన్ నేపథ్యంలో నిడదవోలు నియోజక వర్గంలో అత్యుత్తమంగా పనిచేసినందుకు మంత్రి కందుల దుర్గేష్ ను సీఎం చంద్రబాబు నాయుడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు.. మంత్రి దుర్గేష్ ను సైక్లోన్ మొంథా ఫైటర్‌గా గౌరవిస్తూ మెమొంటోతో పాటు సన్మాన పత్రంఅందించారు. తుఫాను సమయంలో ప్రదర్శించిన అంకితభావం, నాయకత్వం, ప్రజలను సంసిద్ధులను చేయడం, సహాయక చర్యలలో అవిశ్రాంత కృషికి గుర్తింపుగా సహచర మంత్రులతో పాటు మంత్రి కందుల దుర్గేష్ కు సీఎం చంద్రబాబు నాయుడు సన్మాన పత్రం అందించారు. ఇలాంటి విపత్కర సమయంలో పౌరుల భద్రత, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నిబద్ధతతో ప్రజా సేవ అత్యున్నత ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచిన మంత్రి కందుల దుర్గేష్ సేవలను సీఎం చంద్రబాబు నాయుడు కొనియాడుతూ హృదయపూర్వక ప్రశంసలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆర్టీజీ సెంటర్ నుంచి రియల్ టైమ్‌లో పర్యవేక్షణ చేయడం, రక్షణ, సహాయక చర్యల్లో పూర్తి స్థాయిలో టెక్నాలజీ వినియోగించడం, ప్రభుత్వ ముందస్తు చర్యలతో ఆస్తి, ప్రాణ నష్టం తగ్గించడం, అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడం, నీట మునిగిన ప్రాంతాల్లో ఉన్న వారిని ఆదుకోవడం, వారికి పునరావాసం కల్పించడం, తుఫాను తగ్గాక సాధారణ పరిస్థితులు తీసుకురావడం, సమస్యలకు తగు పరిష్కారం చూపడంలో సీఎం చంద్రబాబు నాయుడు తనదైన మార్క్ చూపించారని తెలిపారు. సమర్థ పాలనలో సమిష్టి కృషి వల్లే మొంథా తుఫాన్ ను దీటుగా ఎదుర్కొని విజయం సాధించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

ప్రకృతి విపత్తును నివారించే అవకాశం లేదు కాబట్టి నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేశారని వారందరి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైందని మంత్రి దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొంథా తుఫాన్ ఎదుర్కోవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

# సోమవారం కాకినాడలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఈనెల 03న కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో నవంబర్ నెల 03వ తేదీ సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలేని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను మీకోసం.ఎపి.జివోవి.ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయ వచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# రక్త దానంతో ప్రాణదాతలుగా నిలవాలి





- రంపచోడవరం డిఎస్పీ సాయి ప్రశాంత్
- పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ప్రతీ ఒక్కరు రక్తదానం చేయడం ద్వారా ఆపద సమయంలో ప్రాణ దాతలు కావచ్చునని రంపచోడవరం డిఎస్పీ జి సాయి ప్రశాంత్ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా రంపచోడవరం పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డిఎస్పీ సాయి ప్రశాంత్ రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డిఎస్పీ సాయి ప్రశాంత్ మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతలు కాపాడడంతో పాటు సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టడంలోనూ ముందుంటారన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రమాదాలు జరిగినప్పుడు, మహిళలు, గర్భిణీలు కాన్పుల సమయంలోను, బాలికలకు రక్తం ఎక్కువగా అవసరం ఉంటుందన్నారు. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు కాపాడవచ్చునన్నారు. అయితే రక్తదానం చేయడం వలన ఆరోగ్యం పాడవుతుందని నిరసించిపోతామని అనేక రకాల అపోహలు ప్రజల్లో ఉన్నాయని, వాటిని నమ్మకుండా రక్తం దానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని డీఎస్పీ పేర్కొన్నారు. అవకాశం మేరకు ప్రతీ నాలుగు, ఆరు మాసాలకు ఒకసారి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ శిబిరంలో పోలీసులతో పాటు విద్యార్థులు, యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సీఐ ఎన్ సన్యాసి నాయుడు ఎస్సై వెంకట్రావు, ఏజెన్సీ మండలాల సీఐలు, ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.

# ఆవేశమే.. పబ్జి గేమ్ హత్యకు దారితీసింది



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఎర్రంపాలెం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఘర్షణలో యువకుడు హత్యకు గురైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు వివరాలు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రంపాలెం గ్రామానికి చెందిన బొంగ బబ్జి(17)మరొక స్నేహితులతో కలిసి అర్ధరాత్రి కాకర చిన్ని అనే వ్యక్తి ఇంటి సమీపంలో పబ్జి గేమ్ ఆడుతుండగా అర్ధరాత్రి సమయంలో ఇక్కడ ఏం చేస్తు న్నారు అంటూ అడగడంతో, వారు మా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తాం నువ్వెవరు మమ్మల్ని అడగడానికి అని అతనితో వాగ్వాదానికి దిగటంతో ఇక్కడ ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయి. అర్ధరాత్రి సమయంలో కుర్రవాళ్ళు బయట తిరగడం పని ఏమిటని చిన్ని వారితో వారించగా వినకపోగా తిరగబడేందుకు సిద్ధం కావడంతో పక్కనున్న ఇంటి వద్ద నుండి కత్తి తెచ్చి మెడపై పొడిచినట్లు తెలిపారు. అనంతరం యువకుడ్ని పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య అప్పారావు,ఎస్సై శివనాగబాబు తెలిపారు.

**-మృతుడి తల్లి రోదన ...**

కొడుకు చిన్నతనంలోనే తన భర్త చనిపోయాడని, తన ఇద్దరు కుమారులలో పెద్దవాడు కూడా ఇప్పుడు చనిపోయాడని నా కుటుంబానికి పెద్ద దిక్కుపోయిందని రోదిస్తోంది. సామర్లకోట నుంచి ఎర్రం పాలెం బ్రతుకుతెరువు కోసం ఇక్కడకు వచ్చామని జీవితాంతం బతికే కొడుకు అర్ధాంతరంగా పొట్టను పెట్టుకున్నారని ఆ తల్లి రోదన చూపరులు కంటతడి పెట్టించింది.

## వాడపల్లిలో సెల్‌ఫోన్ చోరీ చేస్తున్న ఇద్దరికి రిమాండ్

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల సెల్ఫోన్లు చోరీ చేసేందుకు ప్రయత్నించిన ఇద్దరు దొంగలకు రిమాండ్ విధించినట్లు ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.రాము తెలిపారు. శనివారం వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి దర్శనానికి వచ్చిన భక్తులు ప్రదక్షిణ చేస్తుండగా అదును చూసి ఇద్దరు వ్యక్తులు భక్తుల చేతిలో సెల్‌ఫోన్ చోరీ చేసి పరారయ్యేందుకు ప్రయత్నించారు. స్థానికులు వెంబడించి ఇద్దరు దొంగలను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను కొత్తపేట కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై రాము తెలిపారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా తుఫాన్ ఫైటర్‌కు ప్రశంస పత్రం

- అవార్డ్ గ్రహీత తూర్పు గోదావరి APEPDCL ఇంజనీర్ టీ.వి.ఎస్. రామకృష్ణ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ సమయంలో విద్యుత్ పునరుద్ధరణలో అత్యుత్తమ సేవలందించిన అధికారులను గుర్తించి ప్రభుత్వం సత్కరించింది. శనివారం లిఅమరావతిలో జరిగిన 'మొంథా సైక్లోన్ ఫైటర్స్ అభినందన కార్యక్రమం'లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా ాూజూణజూ కన్స్ట్రక్షన్ విభాగం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ టీ.వి.ఎస్. రామకృష్ణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం స్వీకరించారు. మొంథా తుఫాన్ సమయంలో రంగంపేట మండల పరిధిలో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో విశేష నిబద్ధత, సమర్థత ప్రదర్శించినందుకు ఈ గౌరవం దక్కిందని సూపరింటెండింగ్ ఇంజనీర్ కే. తిలక్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఎస్.ఈ కే. తిలక్ కుమార్ తదితరులు ఇంజనీర్ రామకృష్ణను అభినందిస్తూ, తుఫాన్ సమయంలో విధుల పట్ల నిబద్ధత, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం కృషి చేసిన విద్యుత్ సిబ్బందికి వచ్చిన గుర్తింపు జిల్లా గర్వకారణమని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల మార్గదర్శకం, సిబ్బంది తోడ్పాటు అందించడం వలన వొచ్చిన గుర్తింపు అని రామకృష్ణ తెలిపారు.